కర్నూలు | నంద్యాల
వార్త
4 అక్టోబర్ 2022 మంగళవారం పేజీలు 4

# నందివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు



మహాగౌరి
అలంకారంలో అమ్మవారు





శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న దసర మహోత్సవాల ఎనిమిదవ రోజైన సోమవారంనాడు అమ్మవారికి ప్రాతకాల పూజలు,విశేషకుంకు మార్చనలు,నవావరణార్చ నలు,జపానుష్టానాలు,పారాయణలు,సూర్య నమస్కారములు,చండీహోమం, పంచాక్షరి ,బ్రామరి,బాలా జపానుష్టానములు, చండీపారాయణ,చతుర్వేద పారా యణలు,కుమారి పూజలు జరిపించబ డ్డాయి.అదే విధంగా రుద్రహో మం,రుద్రయా గాంగ జపములు,రుద్రపారాయణలు జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం జపములు,పారాయణలు, నవావరణార్చన,కుంకు మార్చన,చండీహోమం జరిగాయి. కుమారి పూజ:- దసరా మహో త్సవాలలో బాగంగా ప్రతిరోజు కుమారి పూ జలు నిర్వహించడం జరుగు తుంది.ఈ కు మారి పూజలో రెండు సంవత్సరాల నుంచి ప దిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు,పండ్లు,నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరిగింది.కుమారిపూజ నవ రా త్రి ఉత్సవాలలో ముఖ్యమైన సంప్రదా యం.

**మహాగౌరి అలంకారంలో అమ్మవారు :** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.నవదుర్గలలో ఎనిమిదవ రూపం ఈ మహాగౌరి.దసర చెప్పబడుతుంది.

**నందివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:** ఈ ఉత్సవాలల్లో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా సో మవారంనాడు నందివాహనసేవ జరిపించబ డింది.ఈ వాహనసేవలలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరి ంపజేసి నంది వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి.ఈ కార్యక్రమం లో ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఆలయ ఈఓ ఎస్.లవన్న,అర్చకస్వాములు ,అధికారులు,భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను తిలకించి పునితులైయ్యారు.

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్ 3,ప్రభాతవార్త :

# జిల్లాలో 7331 మంది బడి బయట ఉన్న బాలకార్మికులు

**-వీరికి అర్‌బిసిలు, సీజనల్ హాస్టల్స్ లేవు**

**- రోడ్ల వెంట విద్యార్థులు**

**-జిల్లా కలెక్టర్ గారు ఒక్కసారి**

**బాలకార్మిక వ్యవస్థపై దృష్టిపెట్టండి**

**నంద్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** బాలకార్మికుల వ్యవస్థ జిల్లాలో కాకితాలకే పరిమితమయింది. పేరుకు అట్టహా సంగా నాడు నేడు అంటూ కోట్లాది రూపాయల నిధులు ఖర్చుచేస్తున్నప్పటికి పాఠశాలలో విద్యార్థులు చేరకపోవడం విశేషం. బడిఈడు గల పిల్లలు 6 నుంచి 14 సంవత్స రాలు వయసుగల ప్రతిపిల్లవాడు ఏదో ఒక పాఠశాలలో చదువుతూ ఉండాలనే నిబంధన ఉంది. అయితే అధికారుల బాధ్యతారాహిత్యంతో ఈసంఘటన రోజు రోజుకు ఉధృత మవుతుంది. బాలకార్మికుల సంక్షేమం కోసం ఎన్‌సిఎల్‌పి, సర్వశిక్షఅభియాన్, లేబర్ డిపార్టుమెంటు, శిశుసంక్షేమశాఖ, పోలీస్‌శాఖ, విద్యాశాఖలు పనిచేయాల్సి ఉంది అయితే వీరిమధ్య సమన్వయం లేకపోవడంతో ఏవరికి వారే యమునాతీరే అన్న రీతిలో వ్యవహారిస్తున్నారు. తూతూ మంత్రంగా ఉన్నతాధికారుల అదేశాలమేరకు డ్రైవ్ అనే పేరుతో ప్రతి బుధవారం నిర్వహిసు్తన్నప్పటికి అలా పట్టుకోవడం పత్రికల్లో పబ్లిసిటి చేయించుకోవడం తిరిగి పిల్లలను వదలివేయడం నిరంతరం జరిగే ప్రక్రియగా మారిపోయింది. నేటికి జిల్లాలో పలు హోటల్స్‌లో పరిశ్రమల్లో, వెల్డింగ్‌షాపుల్లో, బిడి కార్మికులుగా, బిక్షాటనగా ఉన్నారు. వీరిని ఏవరు పట్టించుకోకపోవడం పలువిమర్శలకు తావిచ్చింది. జిల్లాలో 7331 మంది బటి బయట పిల్లలు బాలకార్మికులుగా మారారని గణాంకాలు చెబుతున్నాయి. జిల్లాలోని మండలాలో్ల వరుసగా ఆళ్లగడ్డలో 421 మంది, ఆత్మకూరులో 345 మంది, బన గానపల్లెలో 480 మంది, బండిఆత్మకూరులో 167, బేతం చెర్లలో 312, చాగలమర్రిలో 191, డోన్‌లో 457, దొర్నిపా డులో 85, గడివేములలో 129, గోస్పాడులో 120, జూ పాడుబంగ్లాలో 88, కోవెలకుంట్లలో 152, కొలిమిగుండ్లలో 185, కొత్తపల్లెలో 110, మహానందిలో 189, మిడుతూ రులో 122, నందికోట్కూరులో 378, నంద్యాల్లో 1848, అవుకులో 114, పగిద్యాలలో 68, పాములపాడులో 127, పాణ్యంలో 225, ప్యాపిలిలో 174, రుద్రవరంలో 183, సంజామలలో 54, శిరివెళ్లలో 196, శ్రీశైలంలో 115. ఉయ్యాలవాడలో 132, వెలుగోడులో 164 మంది విద్యార్థులు బడి బయట ఉన్నవారుగా బాలకార్మికులుగా మారారు. బడిలో ఉండాల్సిన వీరంతా బాలకార్మికులుగా మారడానికి ఏవరు కారణమంటూ ప్రశ్నిస్తున్నారు. చదువుకోవాల్సిన వయసులో లేత చిన్నారులు హోటల్స్, వెల్డింగ్ షాపుల్లో, రాతిగనుల పాలిషింగ్ ప్యాక్టరీల్లో , భవననిర్మాణకార్మికులుగా ప్రమాదకర పరిస్థితుల్లో వీరు పనిచేస్తున్నారు. అయా మండల పరిధిలోని ఎంఇఓలు, సిఆర్‌పిలు, ఐఆర్‌టిలు ఉన్నప్పటికి వారిపై ప్రత్యేక శ్రద్దలేకపోవడం బాలకార్మిక వ్యవస్థకు చెదలుపట్టిందనే చెప్పవచ్చు. జిల్లా బాలసంరక్షణ అధికారులు కూడ పట్టిపట్టనట్లు వ్యవహారిస్తున్నారు. ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయలు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఖర్చుచేస్తున్నప్పటికి కిందిస్థాయిలో అమలుకాకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 కూడ పనిచేయకపోవడం విశేషం. ఒకవేళ పనిచేసినా ఎటువంటి స్పందన లేకపోవడంతో చేసేది లేదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌గారు నంద్యాల జిల్లాలో దాదాపు 7331 మంది బాలకార్మికులు పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని విద్యాభిమానులు కోరుతున్నారు.

# అభివృద్ధికి నోచుకోని బూదూరు గ్రామం

**- అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ**

**- సీజనల్ వ్యాధులకు గురువుతున్న ప్రజలు**

**- పట్టించుకోని అధికారులు**

**బూదూరు(మంత్రాలయం),అక్టోబర్ 3,ప్రభాతవార్త :** మంత్రాలయం మండలంలోని బూదూరు గ్రామం అభివృద్ధికి నోచుకోవడం లేదు.కనీసం సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు,వీధిలై ట్లు,తాగునీరు తదితర కనీస సౌకర్యాలు అందక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా గ్రామంలోని సిసి రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా మారింది.సిసి రోడ్లు లేక డ్రైనేజీ కాలువలు నిర్మించక డ్రైనేజీ నీరు,వర్షపు నీరు ఇంటి ముందరే నిల్వ ఉండడంతో ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొం టున్నారు.అటు అధికారులు,ఇటు నాయకులు పట్టించుకోక పోవడంతో గ్రామ అభివృద్ధి కుంటు పడిందని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.గ్రామానికి సర్పంచ్‌గా టిడిపి పార్టీకి చెందిన వ్యక్తి ఉండగా అధికారం మాత్రం అధికార పార్టీ నాయకులు చలాయిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.వర్షాకాలం కావడం తో వర్షాలు కురుస్తున్నాయి.తద్వారా గ్రామంలో ఎటు చూసినా వర్షపు నీరు రోడ్లపై నిలుస్తూ నడవడానికి వీలులేకుండా పోతుంది.కాలనీ వాసులు,ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్లపై రావాలంటే భయపడుతున్నారు.కాలనీల రోడ్లు వర్షపు నీటితో చెరువును తలపిస్తున్నాయి.పాచిపట్టిన నీరు ఇండ్ల ముందరే నిల్వ ఉండడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.డ్రైనేజీ నీరు నిల్వ ఉండడంతో పందులకు,దోమలకు ఆవాసాలుగా మారాయి.గ్రామంలోని ఎస్‌సి కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు నిర్మించలేక పోవడంతో రోడ్లన్నీ బురదమయంగా మారాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.తద్వారా ప్రజలు సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,కలరా తదితర వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నా రు.అధికారులకు పలుమార్లు తెలిపినా పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో అభివృద్ధి పనులు చేయాలంటే సర్పంచ్‌గా టిడిపి వ్యక్తి ఉండడంతో వారికి ఎందుకు తెలపాలని అధికార పార్టీ నాయకులు,అధికార పార్టీ నాయకులు చేయాలంటే టిడిపి పార్టీ నాయకులు అడ్డుకుంటున్నట్లు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇరు పార్టీల నాయకుల మధ్య గ్రామం,గ్రామ ప్రజలు అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిసింది.మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా 19 పంచాయతీలు అధికార పార్టీ కైవసం చేసుకోగా బూదూరు గ్రామంలో మాత్రం టిడిపి పార్టీ అభ్యర్థి సర్పంచ్‌గా గెలుపొందారు.ఏదిఏమైనా బూదూరు గ్రామం మాత్రం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నది నగ్నసత్యం.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు నిర్మించి ప్రజలు అనారోగ్యాలకు



చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి



# ఎలుగుబంటి దాడిలో.. వ్యక్తికి గాయాలు

**బండిఆత్మకూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధి లోని నారపురెడ్డి కుంట అటవీసెక్షన్‌లోని బాపనచెరువు వద్ద నారాయణపురం గ్రామానికి షెక్ నడిపి కరిముల్లాపై ఎలుగుబంటి దాడిచేసింది. ఈదాడిలో కరిముల్లాకు తీవ్ర గా యాలు అయ్యాయి. తనపొలం వద్ద పనులు చేసుకుంటున్న కరిముల్లాపై అటుగా వచ్చిన ఎలుగుబంటి దాడిచేసింది. పక్కనవున్న కరిముల్లా తమ్ముడు వెంటనే అప్రమత్తమై ఎలుగుబంటిని తరిమికొట్టాడు. ఎలుబంటి అడవిలోకి పారిపోయింది. గాయపడిన కరిముల్లాను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఎలాంటి ప్రాణాపాయం లేదని ధృవీకరించారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఎస్‌ఓలు తేజ, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు: బండిఆత్మకూరు మండలంలోని నారాయణపురంలో సోమవారం వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీసిబ్బంది మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు అటవీసంపద వన్యప్రాణులను కాపాడుకునే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అటవీసిబ్బంది గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వికేంద్రీకరణతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం - ఎంఎల్‌ఏ వై,,బాలనాగిరెడ్డి



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ

**మం త్రాలయం,అక్టోబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో మూడు రాజు ధానులను ఏర్పాటుచేసి అభివృద్ధి వికేంద్రీకరణతో నే సాధ్యమని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎ ంఎల్ ఏ వై. బాలనాగిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని తన స్వగ్రామమైన రాంపురం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ అందరికీ విజయాలు చేకూరే విజయ దశమి రోజున జిల్లాలోని ఎంఎల్‌ఏలు,పార్టీ సమన్వయకర్తలు,వికేంద్రీకరణకు మద్దతిచ్చే స్వచ్ఛంద సంస్థలు,ప్రజా సంఘాలు,కలిసొచ్చే రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో తమతమ నియోజకవర్గాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి,వికేంద్రీకరణకు భగవంతుని దీవెనలు మెండుగా ఉండేవిధంగా చూడాలని సూచించారు.కొంతమంది ఒకే ప్రాంత అభివృద్ధిని కోరుకునే వారి మనసులను మార్చేవిధంగా అమ్మవారిని వేడుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా ప్రజలకు,నియోజకవర్గ ప్రజలకువిజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.వీరివెంట పిఏ వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# అందరు బాగుండాలి అందులో మనముండాలి

**- మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ**

**నంద్యాల, అక్టోబర్ 4, ప్రభాత వార్త :** విజయదశమి పండుగ సందర్భంగా పట్టణంలోని కాళి కాంబ దేవాలయాన్ని సంద ర్శించి అందరు బాగుండాలి అందులో మనముండాలి అం టూ మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. సోమవారం కాళికాంబ దేవాలయాల్లో ప్రత్యే క పూజలు నిర్వహించారు. రా ష్ట్రంలోని ప్రజలకు రాక్షసపాలన నుంచి విముక్తి కలిగించాలని ఆమె కోరుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని టెంకా యలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కాళికాంబ అశీస్సులతో రాబో యే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబునా యుడును అందరు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో 7 నియోజకవర్గాల్లో టిడిపి జెండా రెపరెపలాడుతుందని అందు కు కార్యకర్తలు సమిష్టికృషితో పోరాటం చేసేందుకు కాళికాంబదేవి అశీస్సులను కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో వైసీపీ పార్టీ చేస్తున్న అరాచకాలకు ప్రజలు పూర్తివ్యతిరేకతతో ఉన్నారని పేద ప్రజలపై పెనుభారం మోపిన ఈప్రభుత్వాన్ని ఎప్పుడు సాగనంపుదా అని ప్రజలు ఎదురుస్తున్నారని ఆమె తెలిపారు. ప్రజల అశీస్సులు ఉన్నంతకాలం టిడిపి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని ఈసందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో యువనా యకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, బార్గవరాముడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



కాళికాంబ దేవాలయంలో బోనాలు సమర్పిసు్తన్న మాజీ మంత్రి

# రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్దే జగనన్న ధ్యేయం

**- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**

**- రైతులకు సబ్సిడీపై శనగలు పంపిణీ...**

**వెల్దుర్తి,అక్టోబర్3,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్దే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) ధ్యేయమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 14 వవార్డులో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గడపగడప కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆమె వెల్దుర్తికి చేరుకోగానే వైకాపా నాయకులు,కార్యకర్తలు పూలు చల్లుతూ,బాణసంచా కాల్చుతూ స్వాగతం పలికారు.ఎమ్మెల్యేకు అడుగడుగున అపూర్వ ఆదరణ లభించింది.ఎంపిటిసి సభ్యులు రాజు,ఆటోమో హన్‌లు కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.తమ ఇంటి ఆడపడుచా వస్తున్నట్లుగా ప్రజలు తమ ఇంటిలోకి రావాలంటూ చాలా మంది ఆహ్వానించగా వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే వారి ఇళ్లకు వెళ్లారు.ప్రజాసంక్షేమపథకాల గురించి ఆమె ప్రజలకు వివరిస్తూ గడపగడపకు తిరిగారు.అన్నివర్గాల ప్రజలకు జగనన్న ప్రభుత్వంలో సంక్షేమపథకాలు వస్తున్నాయన్నారు.విద్యార్థులకు,రైతులకు,మహిళలకు, చేనేతలకు,అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నది వైకాపా ప్రభుత్వమన్నారు.అనంతర రైతులకు సబ్సిడీపై శనగలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.14వ వార్డు ప్రజలు తమ వీధిలో రోడ్డుకు గుంత పడిందని మట్టివేయించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డిని ఆ పని పూర్తిచేయాలని చెప్పగా చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, మండల తహశీల్దార్ రాజేశ్వరి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాలశైలజదేవరాజ్,వైకాపా నాయకులు ఆగస్టీన్,వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్,పెద్దన్న,ఎంపిటిసి రాజు,ఆటోమోహన్,రహిమాన్, సచివాలయం ఉద్యోగులు ఆరోగ్యసిబ్బంది,ఆశాకార్యకర్తలు,అంగన్‌వా డీలు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహా గౌరిదుర్గాదేవి అమ్మవారు



మహాగౌరి దేవిదుర్గాదేవిగా అమ్మవారు

**మహానంది, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షైవక్షేత్రమైన మహానందిలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. తెల్ల వారుజామున ఆలయంలో కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అర్చకుల అధ్వర్యంలో నిర్వహిం చారు. రవిశంకర్ అవధాని అర్చకబృందం అధ్వ ర్యంలో యాగశాల యందు పూజా హోమ కార్య క్రమాలు నిర్వహించారు. ఆలయ ఇఓ చంద్రశేఖ ర్‌రెడ్డి దంపతులు, దాతలు పాల్గొన్నారు.

**మహాగౌరి దుర్గాదేవిగా:** శ్రీకామేశ్వరీదేవి అమ్మ వారు మహాగౌరిదేవి దుర్గా అలంకారంలో భక్తుల కు దర్శనమిచ్చారు. శ్రీకామేశ్వరీదేవి అమ్మవారిని అర్చకులు విశేషఅలంకరణ చేసి ప్రత్యేకంగా తీర్చిదిద్ది పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం సహస్ర దీపాలంకరణ అనంతరం పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

వృషభవాహనంపై మహాగౌరీ దుర్గాదేవి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు: శ్రీకామేశ్వరీదేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణ అనంతరం వృషభవాహనంపై మహాగౌరి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంత రం గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్ర మంలో భక్తులు, దాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీమఠంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

**మంత్రాలయం,అక్టోబర్ 3,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాల యం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ దుర్గాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వ ర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల సందర్భంగా పీఠాధిపతి మంచాలమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సుప్రభాత సేవ, నిర్మల విసర్జన సేవ,రాయర పాదపూజ,అష్టోదకం,కనకాభిషేకం,మహ పంచామృతాభిషేకం నిర్వహించారు.అనంతరం సుగంధ ద్రవ్యాభిషేకం నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో ఏపి నుండే కాక తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



# పాఠశాలల వద్దకే ఎండిఎం బియ్యం సరఫరా చేయాలి

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మధ్యాహ్నభోజన పథకంలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతే ్యక మెనును విడుదల చేసింది. ఇందులో భాగంగా 1 నుంచి 10, ఇంటర్ చదివే విద్యార్థులకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరాచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతే ్యక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సివిల్ సప్లయి రాష్ట్ర కమిషనర్ అరుణ్‌కుమార్ ప్రతే ్యక ఉత్తర్వులు జారీచేస్తు పాఠశాలల వద్దకే బియ్యాన్ని సరఫరా చేయాలని ప్రతే ్యక ఉత్తర్వులు జారీచేవారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటి 2013 మేరకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ విధానంలో భాగంగా మధ్యాహ్నభోజనపథకం సంబంధించి అయా పాఠశాలల దగ్గరకు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. అక్టోబర్ 22 నుంచి ఈబియ్యం సరఫరాకు అమోదం తెలిపింది. అంగన్‌వాడీ సెంటర్లకు వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు, పాలు వంటి పౌష్టికాహారం అందించేందుకు ప్రతే ్యక చర ్యలు తీసుకుంది. అంగన్‌వాడీ, పాఠశాలలకు డోర్ డెలివరి చేయాలని ఉత్తర్వులు జారీచేశారు. అక్టోబర్ 1 నుంచి మండల లెవల్‌లో కమిటీని ఏర్పాటు చేసి బియ్యం సరఫరాకు ప్రతే ్యక చర్యలు తీసుకోవాలని అదేశాలు జారీచేశారు.

# ఎఐటియుసిలో చేరిన అంగన్‌వాడీ కార్మికులు



ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** రుద్రవర మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్ప ర్స్ అందరు ఎఐటియుసిలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్ ్స అండ్ హెల్ప ర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార ్యదర్శి సుగుణమ్మ అధ్వర్యంలో చేరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, డిప్యూటి ప్రధానకార్యదర్శి రమేష్‌బాబు, ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్, విజయలక్ష్మీ, చంద్రకళలు పాల్గొన్నారు. నూతనంగా మండల కమిటీ ఎంపిక ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సువర్ణ, ప్రధాన కార్యదర్శిగా తిరుపాలమ్మతోపాటు 21 మంది కమిటీ మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగింది.

# బిసి నాయకులపై కక్షసాధింపు మానండి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి

**కర్నూలు న్యూసిటీ, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత ్సరాలైనా నేటికి కూడ ఇంకా ఎన్నికల సందర్భంగా అనుసరించిన విధానాన్ని అవలంబిస్తు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులపైన ముఖ్యంగా బిసి నాయకులపై కక్షసాధింపులకు పూనుకుంటున్నారని కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. ఇటీవల పార్టీ నాయకులు చింతకాయల విజయ్ ఇంటిపై సిఐడి దాడులకు పూనుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్నికల సందర్భాలలో రాజకీయ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు అరోపణలు చేసుకోవడం సహజం కానీ ఎన్నికలు పూర్తి అయినా ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టిన తరువాతకూడ జగన్‌మోహన్‌రెడ్డి తన పద్దతిని మార్చుకోలేదని వారి తండ్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఎన్నికల అయిన తరువాత పాలనపై దృష్టిసారించారని పొరుగు రాష్ట ్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌ను చూసి నేరు ్చకోవాలని ఆయన కోరారు. ఒక మంచి ఉన్నతమైన కుటుంబీకులైన బిసి సామాజిక వర్గానికి చెందిన చింతకాయల విజయ్, వారి తండ్రిపై కక్షసాధింపులు ఎకు ్కవయ్యాయని ఇలాంటి కక్షసాధింపులు మానాలని ముఖ్యమంత్రికి సూచించారు. పోలీసులు కూడ అధికారపార్టీ నాయకులు చెప్పినటు ్ల నడుచుకుంటే ప్రజాస్వామ ్యం అపహాస్యం పాలవుతుందని అధికారం ఎప్పుడు ఒకేలా ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఏకపక్షంగా కాకుండా తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకుంటే అభ్యంతరం లేదు కానీ కక్షసాధింపుతో ప్రతిపక్షపార్టీ వారిపై కేసులు పెట్టడం, వేధింపులకు గురిచేయడం సరికాదని ఈసందర ్భంగా గుర్తుచేశారు. ఇప్పటికైనా కక్షసాధింపులు మాని ప్రజాసంక్షేమానికి పాటుపడాలని సూచించారు.

# పల్లకిసేవలో శ్రీ వెంకటేశ్వరస్వామి



**బేతంచెర్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:** పట్టణంలో కొలువైన శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి భూదేవిశ్రీదేవి సమేతంగా పల్లకిసే వలో గ్రామోత్స వం జరిగింది. స్వా మి అమ్మవార్లకు తెల్లవారుజాము నుండే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయమానంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సాయంకాలం పల్లకి సేవలో గ్రామోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు గౌరు ఉసేన్‌రెడ్డి, వెంకటరమణ, సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమోహన్, భక్తులు పాల్గొన్నారు.

# కవుల సమ్మేళనం

**కర్నూలు విద్య, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** జనతా ఫౌండేషన్, గణేష్ పబ్లికేషన్స్ అధ్వర్యంలో మార్చి మాసంలో కవుల సమ్మేళనం కర్నూలులో నిర్వహించబోతున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణగుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో తెలుపుతూ ఉత్సాహం ఉన్నవారు కవికి నచ్చిన అంశంపై కవిత 25 లైన్లు మించకుండా ఉండాలన్నారు. ముఖ్యంగా భావ కవితలు ప్రాస కవితలకు ప్రాధాన్యత ఉంటుందని ఈకార్యక్రమంలో కేవలం పురుషకవులు మాత్రమే పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనదలుచుకున ్నవారు పేర్లు అక్టోబర్ 31వ తేదిలోపు నమోదుచేసుకోవాల్సి ఉంటుందన్నారు. వాట్సప్ నంబర్.9440228999 దేశంలో ఏ ప్రాంతం వారైనా పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

# వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడిని సన్మానించిన ఆర్యవైశ్య మహిళలు



బాబుల్‌రెడ్డిని సత్కరించిన ఆర్యవైశ్య మహిళలు

**బేతంచెర్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలలో భాగంగా వెంకటేశ్వరస్వామి సేవకు అవకాశం కల్పించిన వైఎస్సా ర్‌సీపీ సీనియర్ నాయకుడు బాబుల్‌రెడ్డిని ఆర్యవైశ్య మహిళలు సోమవారం సత్కరించారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నందు ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు దుశ్శలువాలు, పూలమాలలతో బాబుల్‌రెడ్డిని సత్కరించారు.

# డిగ్రీ తరువాత పై చదువులకు ఉపకార వేతనాలు ఇవ్వాలి



**ఆదోని, అక్టోబరు 3, ప్రభాతవార్త :** డిగ్రీ తరువాత పై చదువులు చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు వర్తింపచేయాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. డిఎస్ఎఫ్ ఆద్వర్యంలో సోమవారం విలేకర్లతో ఉదయ్ మాట్లాడుతూ డిగ్రీ తరువాత హయ్యర్ ఎడ్యుకేషన్ చదివే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నుండి విద్యాదీవెన వసతి దీవెన వర్తింపచేయాలన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో చదివితే ఉపకార వేతనాలు అందిస్తాం లేకపోతే లేదు అని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్యార్థులకు ఎటువంటి షరతులు లేకుండ ప్రభుత్వం నుండి ఉపకార వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# జమ్మిచెట్టు వద్ద యధావిధిగా దర్శన ఏర్పాట్లు



**నందికొట్కూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని ఆత్మకూరు రోడ్డు నందు గల జమ్మిచెట్టు వద్ద భక్తులు దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎంతో కాలంగా ఉన్న అతి పెద్ద జమ్మిచెట్టు ఇటీవలే కురిసన భారీ వర్షానికి వ్రేళ్ళతో సహా నేలకూలింది. దీంతో పట్టణంలోని ప్రముఖులు దానిని తొలగించి అక్కడే చిన్న జమ్మిచెట్టు మొక్కను (కొమ్మ) సాంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు చేసి నాటారు. ఈ నెల 5వ తేదీన దసరా పండుగ రోజు భక్తులు యధావిధిగా జమ్మి దర్శనం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రజలు జమ్మిచెట్టు వద్ద జరిగే కార్యక్రమాలలో ప్రతి ఏడాది లాగా పాల్గొన వచ్చునని కార్యనిర్వాహకులు తెలిపారు.

# 'నేడు బందార్లపల్లెలో గడప గడపకూ మన ప్రభుత్వం'



**కొలిమిగుండ్ల, అక్టోబరు 3, ప్రభాతవార్త :** నేడు మంగళవారం కొలిమిగుండ్ల మండలంలోని బందార్లపల్లె గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిధిలుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యరక్తలు హాజరై, కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని అంబటి గుర్విరెడ్డి కోరారు.

# శ్రీ చౌడేశ్వరిమాతకు దుర్గాష్టమి పూజలు

**బేతంచెర్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని కొలుములపల్లె రహదారిలో కొలువైన శ్రీ చౌడేశ్వరిమాతకు శరన్నవరాత్రులలో భాగంగా దుర్గాష్టమిని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుండే అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని అర్చకులు తీర్చిదిద్దారు. శోభాయమానంగా అలంకరించిన అమ్మవారు భక్తులకు దర్శనమివ్వడంతో తరించిపోయారు. అనంతరం వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. సాయంకాలం ప్రత్యేక వాహనం పై వివిధ సాంస్కృతిక కార్య క్రమాల మధ్య అమ్మవారి గ్రామోత్స వాన్ని నిర్వహించడం జరిగింది. ఆయా కార్యక్రమాలలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యాగంటి ఉమామహేశ్వరుడిని దర్శించుకున్న సాధు ప్రతాప్ దంపతులు



బనగానపల్లెరూరల్, అక్టోబర్3, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి సాధు ప్రతాప్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. అనంతరం సాధు ప్రతాప్ దంపతులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి సాధు ప్రతాప్ దంపతులను దుశ్శలువతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, మల్లారెడ్డి, ఆర్కియాలజిస్ట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహాగౌరి అలంకరణలో శ్రీ చౌడేశ్వరిదేవి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం శ్రీ మహాగౌరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారి ఉత్స వమూర్తికి మహాగౌరి అలంకరణచేసి సహస్రదీపాలంకరణ మండపంలో భక్తుల దర్శనం కోసం నిలిపారు. ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్, ఆలయ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, ఇతర ప్రత్యేక పూజలు విశేషంగా జరిపించారు. ఆలయం వద్ద అర్చకులు శ్రీ చండీహోమాన్ని నిర్వహించారు. అష్టోత్తర సంఖ్య(108)శ్రీ దుర్గాసూక్త పారాయణం చేశారు. అమ్మవారి మూలవిరాట్ మరియు ఉత్స వమూర్తులను సుందరంగా రకరకాల పూలమాలలతో అలంకరించారు. వివిధ నైవేద్యాలను సమర్పించారు. ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ చౌడేశ్వరిదేవిని దర్శించుకుని చండీహోమాన్ని తిలకించి తరించిపోయారు. దుర్గాష్టమి రోజున బనగానపల్లెకు చెందిన అనసూయ-మధు దంపతులు, కడపకు చెందిన వెంకటమ్మ-వెంకటయ్య దంపతులు, హైదరాబాద్‌కు చెందిన రవి-మానస దంపతులు, కర్నూలుకు చెందిన శ్రీను-సావిత్రి దంపతులు సోమవారం నాటి పూజలకు రూ.5వేల ప్రకారం ఆలయానికి సమర్పించారు. మహర్నవమి రోజైన మంగళవారం శ్రీ చౌడేశ్వరిదేవి శ్రీ సిద్దిధాత్రి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# వైభవలక్ష్మిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు

**బేతంచెర్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నందు శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు వైభవలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి వేకువజాము నుండే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంకాలం సహస్రదీపాలంకరణ మధ్య అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

# దుర్గాదేవిగా అలంకరణ చేసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారు



**కర్నూలురూరల్, అక్టోబర్3, ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రుల మహోత్స వాలలో భాగంగా దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో కర్నూలు మండలంలోని వెంకాయపల్లె గ్రామ సమీపాన వెలసిన ఎల్లమ్మ అమ్మవారిని దుర్గాష్టమి సంద ర్భంగా అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. దుర్గాష్టమి సందర్భంగా వేకువజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చనలు, అభిషేకాలు భక్తిశ్రద్దలతో జరిపారు. వచ్చిన భక్తుల సౌకర్యార్థం వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్.సీతారామిరెడ్డి ,వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడులు భక్తులకు ఆలయ ప్రాంగణంలో అల్పహారం ఏర్పాటుచేసి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ దేవస్థానం ఆలయ పూజారులు చిన్నయ్య, ఎల్లరాజు, బాలు, నాగేంద్రలు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు ధగ్దం



**నందికొట్కూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎ.బి.యం, పాలెంలో కాటెపోగు వెంకటరమణ అనే వ్యక్తి ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరగడంతో ఇంట్లోని వస్తువులు అన్ని కాలిపోయాయి. సోమవారం అందరు ఇంట్లో ఉండగానే ఈ ఘటన జరగడంతో స్వల్పగాయాలతో అంతా సురక్షితంగా బయటపడ్డారు. భాధితుడు తెలిపిన వివరాల మేరకు బట్టలు, టీవి, ఫ్యాన్లు, నిత్యావసర వస్తువులు కాలిపోయాయని తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే కౌన్సిలర్ చిన్నరాజు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు. బీదవారు కావున ప్రభుత్వం వెంటనే ఆకుటుంబాన్ని అదుకోవాలని ఆయన తెలిపారు.

# బస్సుల డీ మాల మహానాడు అద్యక్షులురాలు రంగమ్మకు గాయాలు



**కోవెలకుంట్ల, అక్టోబరు 3, ప్రభాతవార్త :** పట్టనంలోని యల్‌యంకాంపౌండు వద్ద అర్టిసి హయ్యరు బస్సు ల డీ కొట్టడము మండల మాలమహానాడు అధ్యక్షులురాలు కోగిల రంగమ్మకు గాయలు అయ్యాయి. యల్‌యం కాంపౌండు వద్ద స్కూటరుపై వెళ్లుతుండగా బస్సు డీకొట్టము అమె స్కూటరు ముందు బాగము నుజ్జు అయింది. అమెకు తలకుబాగా గాయాలు కావడముతో 108 అంబులెన్సు లో కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రంగమ్మను బస్సు కొట్టము అటు వైపు వెళ్ల వాహనాల అన్నింటినీ 30నిమిసాల పాటు బంద్ చేశారు. దీనితో ట్రాపిక్‌కు పూర్తిగా అంతరాయము ఏర్పడిద్దఇ. పోలీసులు రంగ ప్రవేషము చేసి గుమికూడిన జనాన్ని పంపివేసి ట్రాపిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కె.జి.రోడ్డుపై చెత్తచెదారం పట్టించుకొని మున్సిపల్ అధికారులు




**నందికొట్కూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** నిత్యం ఎంతో రద్దిగా ఉండే కె.జి.రోడ్డుపై మరియు లింగంవీధిలో చెత్తదారంతో తొట్టి నిండి కిందపడి ధుర్గంధం వెదజల్లుతున్న మున్సి పల్ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే రహాదారిపై చిన్న అధికారి నుండి పెద్ద అధికారులు నిత్యం తిరుగుతుంటారు. అయిన దానిని ఎవ్వరు పట్టించుకోవడంలేదని దుకాణదారులు వాపోతున్నారు. అత్యంత సమీపంలో వైద్యశాలలు, షాపింగ్ కాంప్లెక్సీలు ఉండడంతో ప్రజలు ముక్కున వేలేసుకొని వెళ్ళి షాపింగ్ చేస్తున్నారు. ఈ నెల 2వ తేదీన గాంధీ జయంతి కావడంతో స్వచ్ఛ భారత్ అంటు మున్సి పల్ సిబ్బంది, అధికారులు మిడుతూరు రోడ్డులోని ఒక డ్రైనేజీని శుభ్రం చేసేందుకు ఎంతో హడావిడి చేశారు. కానీ అక్కడే దగ్గరలో దుర్గంధం వెదజల్లె చెత్త తొట్టీలు మాత్రం వారికి కనిపించక పోవడం విశేషం. ఇప్పటికైన సంభంధిత అధికారులు పారిశుధ్యంపై దృష్టిసారించాలని స్తానికులు కోరారు.

# ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థి



పత్తికొండ, అక్టోబర్3, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా పత్తికొండ గురుకుల పాఠశాలలో గత సంవత్స రం పదవ తరగతిలో కె.దుర్గేష్ 554 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యాడని ఆంధ్రప్రదేవ్ గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ విదా ్యర్థి శ్రీకాకుళం జిల్లాలోని ట్రిబుల్ ఐటీకి బీసీ కేటగిరిలో ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థి ఎంపికకావడం పట్ల ప్రిన్సి పాల్ అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు




**బేతంచెర్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామం వద్ద సోమవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని ఆల్విన్ వాహనం ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు ఆర్ బుక్కాపురం గ్రామానికి చెందిన శేఖర్, మహేంద్ర, శంకర్‌లు రంగాపురానికి వస్తుండగా వెనుకానే వస్తున్న ఆల్విన్ వాహనం ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. శేఖర్, మహేంద్రల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం 108లో కర్నూలుకు తరలించారు.

# నాటుసారా తయారీ, అక్రమ మద్యం రవాణా చేస్తే చర్యలు తప్పవు



**హొళగుంద, అక్టోబరు 3, ప్రభాతవార్త :** శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్స వాల సందర్భంగా నాటుసారా తయారు చేసినా, అక్రమ మద్యం రవాణా చేసినా అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అబ్దుల్ జహీర్ అన్నారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటుసారా స్థావరాలపై దాడులు చేసి బెల్లం ఊట, నాటుసారాను ధ్వంసం చేశారు. గ్రామాల్లో సమాచారం సేకరిస్తూ నాటుసారా అమ్మిన వారిని హెచ్చరిస్తూ అనుమానిత ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. మండలంలో కర్ణాటక మద్యం అమ్ముతున్న 14మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మండల కేంద్రమైన హొళగుందలో ఏడుగురు, ఎల్లార్తి, సులువాయి, గజ్జహళ్లి గ్రామాల్లో మరో ఏడుగురు కర్ణాటక మద్యం అమ్ముతున్నట్లు గుర్తించి అరెస్టు చేసినట్లు ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు. బన్ని ఉత్స వాలను దృష్టిలో ఉంచుకుని మానసిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపే మద్యంను కట్టడి చేయాలని పోలీస్, సెబ్ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

# దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన గాయత్రీమాత



చండీ హోమం నిర్వహిస్తున్న భక్తులు



**ఆస్పరి, అక్టోబరు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరి సమీపంలో రామతీర్థం కొండల్లో వెలసిన శ్రీ పంచముఖీ గాయత్రీమాత దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. సోమవారం ఉదయం అమ్మవారి ఆలయంలో అమ్మవారికి గంగపూజ, ఆకుపూజ, పుష్పాభి షేకం, పంచామృతాభిషేకం ఆలయ అర్చకులు రూపామోహన్‌శర్మ, అనిల్‌శర్మలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చండీ హోమం నిర్వహించారు. ఈ చండీ హోమానికి భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. తదనంతరం అమ్మవారి ఆలయంలో మహామంగళారతి నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశా రు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకరబండ సర్పంచ్ విజయలక్ష్మి, వైసిపి కోకన్వినర్ పురుషోత్తమ్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## గుండం శేషిరెడ్డి



కుటుంబ సమేతంగా పూజలు చేస్తున్న గుండం శేషిరెడ్డి

**బనగానపల్లెరూరల్,అక్టోబర్3,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వార్ల ఆలయం మరియు మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయాలను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి సోమవారం దర్శించుకున్నారు.గుండం శేషిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి యాగంటి ఆలయానికి చేరుకోగానే ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం గుండం శేషిరెడ్డి కుటుంబ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి,గిరిజా దంపతులు,కరుణాకర్‌రెడ్డి,సంధ్య దంపతులు శ్రీ ఉమామహేశ్వం స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.గుండం శేషిరెడ్డి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి ఆలయం తరుపున శాలువతో సత్కరించగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలతోపాటు వేద ఆశీర్వచనం చేశారు.దుర్గాష్ఠమిని పురస్కరించుకుని గుండం శేషిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పోలీస్‌స్టేషన్‌లో దుర్గా పూజ



దుర్గా పూజలో పాల్గొన్న ఎస్ఐ రామాంజనేయరెడ్డి

**బనగానపల్లె,అక్టోబర్3,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం దుర్గాష్ఠమిని పురస్కరించుకుని ఎస్ఐ రామాంజనేయరెడ్డితోపాటు సిబ్బందితో కలిసి దుర్గా పూజ నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్ఐ రామాంజనేయరెడ్డి అమ్మవారికి కాయకార్పుంతోపాటు పండ్ల,నైవేద్యం సమర్పించి కుంకుమార్చన చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,రైతులకు మంచి పంటలు పండి సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.అలాగే ఎస్ఐ రామాంజనేయరెడ్డి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# 10 నెలలుగా అందని వేతనం



**కోవెలకుంట్ల,అక్టోబరు 3,ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా స్వచ్ఛ బారత్ కార్యక్రమము చేట్టి స్వచ్ఛ ఇండియాగా మార్చాలని మన ప్రదాని నరేంద్ర మోడీ స్వచ్ఛ బారత్ కార్యక్రమము ప్రవేషపెట్టారు.ఇందులో బాగంగా ప్రత్యేకంగా వీదుల్లోని చెత్తను సేకరించి దానికి షేడ్డుల్లో చేరవేయడానికి స్వచ్ఛ కార్మికులకు ఏర్పాటు చేశారు. మోడీ ప్రదాని పదవి చేపట్టినప్పటినుండి స్వచ్ఛ బారత్ కార్యక్రమ నిర్వరామముగా కొనసాగుతుంది. దీనికి ప్రత్యేకంగా స్వచ్ఛ కార్పరేషన్ కూడా ఏర్పాట్లు చేశారు. దీని ద్వారా సచ్ఛ కార్మికులకు వేతనాలు అందిస్తారు. అందులో బాగంగా ప్రతి కార్మికుడికి నెలకు రూ 6000 వేతనము ఏర్పాటు చేశారు.అయితే కొంత కాలము పాటు వీరికి వేతనాలు బాగానే అందాయి. స్వచ్ఛ కార్మకులు వీది వీది తిరుగుతూ తడిచెత్త, పొడి చెత్తను సేకరించి దానికి షేడ్డు తీసుకుని వెల్లి అక్కడ చేరవేయాలి.అను నిత్యము తెల్లవారు జామునే స్వచ్ఛ కార్మికులు వీదుల్లోకి మురికి కూపాల్లోను శుబ్రము చేస్తు వీదులను శుబ్రము పెట్టుతున్నారు.వీరికి నెల నెలా వేతనాలు మాత్రమే రావడము లేదని అంటున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ కార్మికులు దాదాపు 1465 మంది కొనసాగు తున్నారు. అయితే వీరికి నెల నెలా అందించే జీతాలు గత 10నెలల నుండి అందడము లేదని అంటున్నారు. రోక్కాడితే గాని డొక్కాడని ఈ బడుగు జీవులకు నిత్యము ప్రాణ సంకటముగా మారింది. అక్కడ ఇక్కడ అప్పు చేసి డొక్కలు నింపుకుని తెల్లవారు జామునే మూడు చ క్రాల సైకిలు చేత బూని చెత్త సేకరిస్తు వీదులను శుబ్రము చేస్తున్న వీరికి వేతనాలు ఇవ్వక పోవడముపై సర్వత్రా చర్చ సాగుతుంది.వీరికి స్వచ్ఛబారత్ కింద స్వచ్ఛ అంద్రా కార్పరేషన్‌కు నిదులు వస్తాయి. అసలు కేంద్రము నుండి నిదులు రాలేదా, లేక కేంద్రము పంపిన స్వచ్ఛ కార్మికుల నిదులు వేరొక చోటకు మళ్లాయాలనే అనుమానము వీరిని వేదిస్తుంది. జిల్లా వ్యాప్తంగా 1465మంది అకలి పస్తులతోనే విదులు చేస్తున్నారు.వీరికి నెల రూ 6000 అంటే ఇప్పటి వరకు ఒక్కోక్క కార్మికుడికి, కార్మికురాలికి రూ 60000 స్వచ్ఛ కార్పరేషన్ చెల్లించాల్సి ఉంది. నెల నెల ఉద్యోగులకు, పించనుదారులకు వికలాంగులకు, వితంతువులకు, వృద్దులకు అలాగే రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలకు నిదులు ఉన్నాయి. ఉదయము లేవగనే మన గ్రామాని, మన వీదులను శుబ్రము చేస్తున్న వీరికి జీతాలు ఎందుకు ఇవ్వడము లేదనేది అంతు చిక్కని ప్రశ్న ? దీనికి తోడు కేంద్రము అందించే వీరి జీతాలు డబ్బులు ఏమౌతున్నాయని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. నెల రెండు, మూడు నెలల అంటు సర్వా లేదు కాని ఏకంగా 10నెలలుగా జీతాలు అందక పోవక పోతే వారు ఏమి తిని ఉదయానే మన వీదునలు శుబ్రము చేయాలనే ప్రశ్నలు తల్లెత్తున్నాయి. ఇప్పటికైన జిల్లా కలెక్టరు స్పందించి ఈ బడుగు జీవులను అదుకోవాలని కోరుతున్నారు.

## దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



**వెల్దుర్తి,అక్టోబర్3,ప్రభాతవార్త :** స్థానిక అమ్మవారిశాలలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు సోమవారం శ్రీ దుర్గాదేవి(దుర్గాష్టమి) అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అర్చన సేవాభక్తులు అత్తులూరి సుబ్రమణ్యం,కుమారులు హజరై అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా అల్పాహారం విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ఆర్యవైశ్య సంఘం అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు మాట్లాడుతూ ఈనెల4న మంగళవారం శ్రీ మహిషాసురమర్దిని దేవి(మహార్నవమి),అర్చన సేవాభక్తులుగా తిరివీధి వెంకటేశ్వర్లు కుమారులు తిరివీధి సుధీంద్ర,అల్పాహారం విందు దాత తిరివీధి సుదీంద్ర,5న బుధవారం విజయదశమి(దసరా) అర్చన సేవాభక్తులుగా ఒంగోలు సాయిప్రసాద్,నగరూరు నగేష్,6న వసంతోత్సవం,విందు దాత తిరివీధి లక్ష్మణస్వామిగా ఉన్నారు.అమ్మవారిశాలకు విద్యుత్ దీపాల అలంకరణ,అమ్మవారికి నిత్యం పూల అలంకరణతో అర్చకులు వై.విశ్వనాథశర్మ అర్చకత్వమున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా బ్రహ్మగుండంలో,రేణుక ఎల్లమ్మ,రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారికి నవరాత్రుల సందర్బంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు తిరివీధి నారాయణశెట్టి,తిరివీధి వెంకటరమేష్,సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం, సముద్రాల సురేష్‌బాబు,అత్తులూరి సుధాకర్,ఆర్యవైశ్యసంఘం ట్రెజరర్ ఒంగోలు సాయి,అమ్మవారిశాల శీను,దసరా మహోత్సవ కమిటీ సభ్యులు పి.శ్రీకాంత్,ఏ.కళ్యాణ్,ఎ.కిరణ్,ఐడియా శివ,కళ్లమడి రాజు(సుగుణాకర్),డాక్టర్.సునీల్‌కుమార్,గోల్డ్ శేషు,చాటకొండ ప్రసాద్,ఓ.శ్రీధర్,యన్.సంపత్,యస్.శరత్,సి.మారుతి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు లేగదూడ మృతి



**బనగానపల్లె,అక్టోబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర సోమవారం రాత్రి 7.30గంటలకు బస్సు లోపలికి వెళ్లే మార్గంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల లేగదూడ మృతి చెందింది.ఈ సంఘటన పై ఆర్టీసీ అధికారులు పట్టించుకోని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తే అణిముత్యాలు అవుతారు

**నంద్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** విద్యార్థిలో అంతర్గత ప్రతిభను వెలికితీసి వారికి సమయానుకూలంగా శిక్షణ ఇచ్చినా మంచి ఫలితాలు సాధిస్తారని ప్రతిభ అకాడమీ డైరెక్టర్ రామశేఖర్ తెలిపారు. పట్టణంలో టెట్ ఫలితాల్లో అత్యంత ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించేందుకే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అకాడమీలో విద్యార్థుల ప్రతిభను పెంచడానికి దూరప్రాంతాల నుంచి వచ్చిన అధ్యాపకులచే ప్రత్యేక క్లాసులు బోధించడం జరిగిందన్నారు. విద్యార్థులకు మెలకువలను నేర్పిస్తు వారిలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రతిరోజు ప్రత్యేక టెస్టులు నిర్వహిస్తామన్నారు. నంద్యాల జిల్లాలో టెట్ 1లో 133 మార్కులు వచ్చి మొదటి స్థానం సాధించిన అరుణ అనే విద్యార్థిని అభినందించారు. అరుణ మాట్లాడుతూ మంచి ప్రతిభను ఈసెంటర్‌లో కనబరిచారని తెలిపారు. ఐ రషీద 132 మార్కులతో ద్వితీయస్థానం సాధించింది. ప్రతిరోజు శిక్షణతో పాటు విద్యలోని మెలకువలను అందించడం మూలంగా ఈస్థానాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీతమో, పెన్షనో రామచంద్రా..పండగపూట పస్తులే

**నంద్యాల విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** పండుగ రోజు కూడ పస్తులుండాల్సిన పరిస్థితి ఈప్రభుత్వం కల్పించడం దారుణమని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల అందోళన వ్యక్తం చేస్తున్నారు. నేడు దసరా పండుగ నేపథ్యంలో ఉద్యోగుల సెప్టెంబర్ నెల జీతం, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్లు ఇంకా జమకాకపోవడంతో అందోళన చెందుతున్నారు. ఉద్యోగులు, ఇంటిరుణం కోసం బ్యాంకుల్లో అప్పులు తీసుకున్నారు. 1వ తేది జీతం బ్యాంకులో పడకపోతే వారికి పెనాల్టిగా రూ.500లు బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుంది. లక్షల మంది ఉపాధ్యాయుల పెన్షనర్ల జీతాల కోసం రాష్ట్రస్థాయి నాయకులకు ఫోన్ల ద్వారా సంప్రదిస్తున్నారు. మంగళవారం ఒక్కరోజే పనిదినంగా మిగిలింది. బుదవారం దసరా పండుగ కావడంతో బ్యాంకులు సైతం సెలవులుగా ఉన్నాయి. ఆర్‌బిఐ అధికారులు కూడ సెలవుల్లో ఉండడంతో సోమవారం వరకు చాలమందికి పెన్షన్లు, జీతాలు పడలేదు. బ్యాంకుల చుట్టు, ఎటిఎంల చుట్టు తిరుగుతున్నారు. ఆర్థికశాఖ ఏనిర్ణయం తీసుకుంటుదోనని అందోళన వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగనాడు కూడ పస్తులు ఉండాల్సిన పరిస్థితి కల్పించకుండా జీతాలు, పెన్షన్లు విడుదల చేయాలని కోరుకుంటున్నారు. గతంలో రావాల్సిన కరువుభత్యం బకాయిలు, పిఎఫ్ బకాయిలు, గ్రాడ్యుటి బకాయిలు, కమేటేషన్ బకాయిలు కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించకపోవడం ఉద్యోగుల్లో నిరాశ ఏర్పడింది. పెన్షనర్ల అనారోగ్యం పాలవడం, మందులకు లేక తినడానికి కూడ అవస్థలు పడుతున్న సంఘటనలున్నాయి.

## పత్తికొండ మార్కెట్‌యార్డుకు బుధవారం సెలవు

**పత్తికొండ,అక్టోబర్3,ప్రభాతవార్త:** రైతు సోదరులు,వ్యాపారస్తులకు తెలియజేయడం ఏమనంగా దసరా పండుగాను పురస్కరించుకుని బుధవారం పత్తికొండ మార్కెట్‌యార్డుకు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందన మార్కెట్‌యార్డు కార్యదర్శి కార్లెస్ ఒక ప్రకటనలో తెలిపారు.గమనిక ఏమనగా టమోట రైతులు,కూరగాయల రైతులు,వ్యాపారస్తులు బుధవారం కొనుగోలు జరగదని ఆయన తెలిపారు.యార్డుకు సరుకు తీసుకువస్తే ఇబ్బందులకు గురవుతారని ఆయన తెలిపారు.గురువారం మార్కెట్ యథావిధిగా కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

## "పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా అయుధపూజ .."

**కొలిమిగుండ్ల, అక్టోబరు 3 , ప్రభాతవార్త :** విజయదశమి పర్వదినాన్ని పురష్కరించుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం అయుధపూజ ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ రమేష్‌రెడ్డి అధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో అయుధాలను శుభ్రపరిచి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలను ప్రజలు సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు. అమ్మవారి చల్లని చూపుతో ప్రజలందరికీ మేలు జరగాలని ఎస్ఐ అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రఫి, నరసింహులు, రాజ్‌బాస్కర్, మహబూబ్‌వలి, హుశేని తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి



**పత్తికొండ,అక్టోబరు 3,ప్రభాతవార్త :** పట్టణంలో స్థానిక కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం ఉదయం అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ఆకుపూజ,పుష్పాభిషేకం,పంచామృతాభిషేకం, మహామంగళారతి తదితర పూజలు ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు. లోగే ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. హోమానిన్ భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఈర్లదిన్నె రమేష్‌బాబు, రాజ్‌గుప్తా,ఈరన్నశెట్టి,రాధాకృష్ణ,భక్తులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు

**పాణ్యం, అక్టోబర్03, ప్రభాతవార్త ;** దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమచ్చిఆరు. దసరా దేవీశరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా మండలకేంద్రమైన పాణ్యంలోని గ్రూప్ దేవాలయ పరిధిలో హైందవ శక్తి ఆధ్వర్యంలో కొలువైన అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు, పలు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అర్చకులు భాస్కరాచార్యులు, కృపాకర్‌శర్మ అమ్మవారికి మహానివేదన మహామంగళహారతి ఇచ్చారు. వచ్చిన భక్తులకు ప్రసాదం అందించారు.

## విద్యుత్ ఘాతంతో గోవు మృతి



మృతిచెందిన గోవు

**నందవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** విద్యుత్‌ఘాతంతో గోవు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ముగతి గ్రామంలో సోమవారం జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు రోజువారిగా గోవును బయటకు వదిలామన్నారు. ఎమ్మిగనూరు నుంచి నందవరం వెళ్లె ప్రధాన రహదారిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏర్పాటు చేసిన న్యూట్రల్‌కు విద్యుత్‌రావడంతో విద్యుత్ సరఫరా రావడంతో తన గోవు మృతిచెందిందన్నారు. గోవు విలువ సూమారు రూ.35 వేలు రైతుకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అక్కడికి చేరుకున్న మండల విద్యుత్ అధికారి రవీంధ్ర విద్యుత్‌ఘాతానికి గురైన గోవును పరిశీలించారు. గోవుకు శవపరీక్షలు నిర్వహించి విద్యుత్ ఉన్నతాధికారులకు రిపోర్టు పంపి నష్టపోయిన రైతు కుటుంబానికి విద్యుత్‌శాఖ తరుపున న్యాయం చేస్తామన్నారు.

## సంతమార్కెట్ స్థలం ఆక్రమణకు యత్నించిన వ్యక్తులపై కేసు నమోదు

**జూపాడుబంగ్లా , అక్టోబర్ 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని సంతమార్కెట్ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య సోమవారం విలేకర్లకు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. నందికొట్కూరు పట్టణానికి చెందిన ఇస్కాల వెంకటశేషఫణి సంతమార్కెట్ స్థలంపై ఎలాంటి హక్కులు లేకున్నా నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా నెంబర్ 226/2006 కేసు వేశారు. అయితే ఆ కేసును జూనియర్ సివిల్ జనవరి నెల 18 తేది 2021 సవంత్సరంలో కొట్టివేశారు. అయితే మళ్ళీ వెంకట శేషఫణి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో అప్పీల్ చేశారు. సదరు అప్పీల్ నెంబర్ ఏ.ఎస్ 7/2021గా నమోదైంది. అయితే ఆ కేసు కోర్టులో పెండింగ్‌లో వుంది. వెంకటశేషఫణికి ఆ స్థలంపై ఎలాంటి హక్కులు, స్వాధీన అనుభవం లేకున్నా ఆ స్థలాన్ని కాబ్జా చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రమైన జూపాడుబంగ్లాకు చెందిన అడ్డాకుల ఆనందమ్మ, అడ్డాకుల సువార్తమ్మ, అడ్డాకుల ప్రసాద్ పి. భాగ్యమ్మ, కాంతమ్మలకు తపుడు సర్వే నెంబర్‌తో 698ఎ స.నెంబర్‌లోని చెక్కుబంది వేసి రిజిష్టర్ చేయించారు. పైన పేర్కొన వారికి అమ్మిన రిజిష్టర్ పత్రంలో కనబరిచిన స.నెం. 699లో రిజిష్టర్‌లో కనబరిచిన చెక్కుబందిలు లేవు. వెంకటశేషఫణి, అడ్డాకుల ఆనందమ్మ, అడ్డాకుల సువార్తమ్మ, అడ్డాకుల ప్రసాద్, పి.భాగ్యమ్మ, కాంతమ్మలు ప్రజలను మోసం చేయాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వ స్థలాన్నికి నకిలీ రిజిష్టర్ పత్రాలు పొందివున్నారు. ఈ మేరకు గ్రామ కార్యదర్శి సామేల్ ఆదివారం ఎస్ఐ వెంకట సుబ్బయ్యకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటశేషఫణి, అడ్డాకుల ఆనందమ్మ, అడ్డాకుల సువార్తమ్మ, అడ్డాకుల ప్రసాద్ పి. భాగ్యమ్మ, కాంతమ్మలపై 420, 468,471 ఆర్/డబ్ల్యూ 34ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## పశువుల సీజనల్ వ్యాదులకు నివారణ చర్యలు



మందులు వేస్తున్న పశువైద్యులు మహమ్మద్ ఆలీ

**గోనెగండ్ల అక్టోబరు 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైలుప్పల గ్రామంలో లంపీ చర్మవ్యాధి మొదట గుర్తించారని వ్యాధినివారణ చర్యలు చేపట్టామని హెచ్ కైరవాడి పశువైద్యులు డా.మహమ్మద్ అలీ తెలిపారు.సోమవారం ఈవ్యాధి సోకకుండ బైలుప్పల,గంజహళ్ళి,గోనెగండ్ల,పెద్దమర్రి వీడు, పెద్దనేలటూరు,కున్నూరు గ్రామంలో వ్యాక్సిన్ వేస్తున్నట్లు వైద్యులు మహమ్మద్ అలీ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు లంపీ చర్మవ్యాధులు క్రిముల వల్ల ఎద్దులు,ఆవులు,కోడెదూడలు,వంటి పశువులకు సోకుతుందన్నారు.పశువులకు వ్యాధి సోకిన పశువు నుండి మరోక పశువుకు వ్యాధి వస్తుందన్నారు.వ్యాధి వచ్చిన పశువులకు జ్వరం వచ్చి మేత తినక పోవడం,చర్మంపై దద్దర్లు, కురుపులు,గంగడోలువాపు మందు వెనక కాలు వాపులు రావడం జరుగుతుందన్నారు.వ్యాధి వచ్చిన పశువును దూరంగా ఉంచడం,దోమలు,ఈగలు రాకుండ చేస్తే వ్యాధిని నివారించవచ్చునన్నారు.

**ః– పశువుల యాజమానులు తీసుకోవాలసిన జాగ్రత్తలు :** ఈవ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్య కేంద్రానికి పశువులను తీసుకొని వెళ్లి వైద్యచికిత్స చేయించాలని తెలిపారు.

## భార్యభర్తలు కలిసివుంటేనే అందమైన ఫ్యామిలి



ఫ్యామిలీ కౌన్సిలింగ్‌లో మట్లాడుతున్న ఎస్ఐ కల్పన

**నంద్యాల క్రైం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** భార్యభర్తలు ఏదోకారణంగా తరుచు గలాటలు పడి నిండైన సంసారాలను పాడుచేసుకుంటున్నారని కలిసిమెలిసి జీవనం కొనసాగిస్తేనే అందమైన ఫ్యామిలీగా ఉంటుందని ఎస్ఐ కల్పన అన్నారు. నంద్యాల జిల్లా కేంద్రమైన సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో ఫ్యామిలి కౌన్సిల్ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈసందర ంగా కల్పన మాట్లాడుతూ సబ్‌డివిజన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలుకారణాల చేత భార్యభర్తల మధ్య ఉన్న మనస్పర్థాలను తొలగించేందుకే ఫ్యామిలీ సెంటరని తెలిపారు. కుటుంబంలో మనస్పర్థలు వస్తుంటాయి. పోతుంటాయని వాటి వల్ల కుటుంబంలో భార్యభర్తల బంధం చెడిపోకూడదని చెప్పారు. అన్నిబంధంలకన్నా భార్యభర్తల బంధం గొప్పదని పేర్కొన్నారు. కలహాల కారణంగా పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫ్యామిలీ కౌన్సిల్ సభ్యులు సత్యరాజు, రిటైర్డు ఆర్టీసి ఎంప్లాయి భాస్కర్, రిటైర్డు లెక్షరర్ బివి చంద్రపాల్, జూనియర్ కళాశాల లెక్షరర్ నజీరా గోకారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎంవి జమాన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 'విజయదుర్గామాతగా అంకాళమ్మ అమ్మవారు'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 3, ప్రభాతవార్త :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా సోమవారం అమ్మవారు దుర్గామాతగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో అంకాళమ్మ అమ్మవారు, అంకిరెడ్డిపల్లె, కొలిమిగుండ్ల లలితాసుందరేశ్వరస్వామి అలయం, తిమ్మనాయినిపేట వాసవీమాత ఆలయాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాలకు చెందిన భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



మృతిచెందిన వీరేష్

**ఆలూరు రూరల్,అక్టోబరు 3,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆలూరులోని బళ్లారి రోడ్డు పక్కన హోటల్ నిర్వహిస్తున్న వీరేష్(40) సోమవారం సాయంత్రం తన హోటల్ నందు ఇడ్లీ రవ్వ గ్రైండర్‌లో వేసి మిక్స్ చేస్తుండగా ఒక్కసారిగా కరెంటు షాక్ తగిలింది. కుటుంబ సభ్యులు ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హాస్పిటల్‌లో వైద్యులు శతవిధాలుగా పరీక్షించినా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు దృవీకరించారు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు వున్నారు. హాస్పిటల్‌లో మృతుని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుని కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని సిపిఎం నాయకులు నారాయణస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూస్తాం



పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్

**హొళగుంద,అక్టోబరు 3,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దర్శనానికి దేవరగట్టుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూస్తామని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ అన్నారు. సోమవారం డిఎల్‌పిఓ నూర్జహాన్,డిపిఓ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ ఆద్వర్యంలో దేవరగట్టులో పారిశుద్ద్య పనులు చేపట్టారు. ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గత 7రోజుల ఉండి 8మంది పంచాయతీ సిబ్బందితో శానిటైజేషన్,లైటింగ్,పారిశుద్ద్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నేటి నుండి పారిశుద్ద్య పనుల కోసం మండగిరి, కోసిగి,ఆలూరు గ్రామాల నుండి పారిశుద్ద్య కార్మికులు వస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పెద్దసంఖ్యలో భక్తుల తరలిరావడాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ పంచాయతీ సిబ్బందితో చురుకుగా దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు.

## పుకార్లను నమ్మవద్దు.. : ఎస్ఐ మల్లికార్జున



మాట్లాడుతున్న ఎస్ఐ

**చిప్పగిరి,అక్టోబరు 3,ప్రభాతవార్త :** వాట్సప్,ఫేస్‌బుక్‌లలో చిన్నపిల్లలను ఎత్తుకుపోయే ముఠా గ్యాంగ్ వచ్చిందని మెసేజ్‌లు వస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అలాంటి ఒట్టి పుకార్లు నమ్మవద్దని ఎస్ఐ మల్లికార్జున ప్రజలకు సూచించారు. సోమవారం చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు దసరా పండుగ సందర్బంగా విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. వాట్సప్ గ్రూపులలో పాత ఫోటోలు పెట్టి ప్రజలను భయాందోళనకు గురి చేయవద్దన్నారు. దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామికి పోయే భక్తులందరు కూడ కర్రలు లేకుండ వెళ్లాలన్నారు. ప్రతిఒక్కరు దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే మా దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## గుంతలు పడ్డ రోడ్డుకు తారురోడ్డు వేయాలి



పిచ్చిమొక్కలు నాటుతున్న ఏఐవైఎఫ్

**ఆస్పరి,అక్టోబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నగరూరు గ్రామ ప్రధాన బిటి తారురోడ్డు పూర్తిగా ధ్వంసమై గ్రామస్తులు,రైతులు,విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే గుంతలు పడ్డ రోడ్డుకు తారు రోడ్డు వేయాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం అధికారుల నిర్లక్ష్యాన్ని చూపుతూ ఏఐవైఎఫ్ ఆస్పరి మండల నాయకులు రోడ్డు మద్యలో గుంతలలో పిచ్చిమొక్కలు నాటి విన్నూత్న ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే గుంతలను పూడ్చి తారు రోడ్డు వేయాలని లేనిపక్షంలో గ్రామప్రజలను,విద్యార్థులను కూడగట్టి పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో రోడ్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రంగన్న,క్రిష్ణమూర్తి,బ్రహ్మయ్య, ఉరుకుందప్ప,హరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోక్‌సత్తా పార్టీ ఆవిర్బావ దినోత్సవం



మాట్లాడుతున్న లోక్‌సత్తా పార్టీ నాయకులు

**దేవనకొండ,అక్టోబరు 3,ప్రభాతవార్త :** లోక్‌సత్తా పార్టీ 16వ ఆవిర్బావ దినోత్సవం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో సోమవారం నియోజకవర్గ భాద్యులు రామదాసు గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదోని డివిజన్ కన్వీనర్ శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2006 అక్టోబరు 2న ప్రజలే ప్రభువులు.. పాలకులే సేవకులు.. అనే నినాదంతో లోక్‌సత్తా పార్టీని డాక్టర్ జయప్రకాష్ నారాయణ(ఐఏఎస్) ప్రారంభించారన్నారు. ఇప్పటికీ అలుపెరగని పోరాటంతో ప్రజా సమస్యలపై శాంతియుతంగా లోక్‌సత్తా పార్టీ పోరాటం చేస్తుందన్నారు. మా పార్టీ ప్రజలకు ఉపయోగపడే పది అంశాలను ఏజెండాగా తీసుకుని ముందుకెళ్తుందన్నారు. అందరికి మంచి ప్రమాణాల విద్య,ఖర్చు లేకుండ ఆరోగ్య సేవలు, యువతకు ఉపాధి–నైపుణ్యాలు,స్థానిక ప్రభుత్వాలు–సాధికారత, హక్కుగా పౌరసేవలు–సిటిజన్ చార్టర్లు అమలు, రైతులకు లాభసాటి వ్యవసాయం,మహిళ సాధికారత–కఠిన మద్య నియంత్రణ,చట్టబద్దపాలన,సామాజిక న్యాయం,భద్రత అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్యాపిలి వెంకటేష్,నజీర్ భాష,రంగముని, అలారుదిన్నె రంగన్న,గుమ్మరాళ్ల సంజప్ప,మండల నాయకులు పలదొడ్డి రామాంజిని, రామకృష్ణ,వెంకటాపురం మాదప్ప తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపురం మాజీ సర్పంచ్ నాగరత్నమయ్యగౌడు సతీమణి పెద్దక్క మృతి



పెద్దక్క దాచిన చిత్రం

**పగిడ్యాల,అక్టోబరు 3,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామ పంచాయతీ ప్రథమ సర్పంచ్ కీ.శే. మింగి నాగరత్నమయ్య గౌడు సతీమణి మింగి పెద్దక్క (85) సోమవారం మృతి చెందింది. అనారోగ్యంతో బాధపడుతున్న పెద్దక్కను కుటుంబసభ్యులు కర్నూలు అసుపత్రిలో చికిత్స చేయించారు. కొలుకున్న నేపథ్యంలో స్వగ్రామమైన లక్ష్మాపురం తీసుకుని రావడం జరిగింది. కొంత కాలం అరోగ్యంగా ఉన్న వారం రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతు పెద్దక్క సోమవారం మద్యాహ్నం మృతి చెందింది. మృతి వార్త తెలియడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పలు దఫాలుగా గ్రామపంచాయతీ సర్పంచ్‌లుగా మింగి నాగరత్నమయ్యగౌడు, అయనసోదరుడు గౌరయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైన రాజకీయ నేపథ్యం మంచి పలుకుబడి కలిగిన కుటుంబము వారిది. కావున అకుంబానికి చెందిన పెద్దక్క మృతిచెందడంతో పలువురు మహిళలు విచారం వ్యక్తం చేశారు. పెద్దక్క పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలువేసిన నివాళ్ళుఅర్పించారు. పెద్దక్క పెద్దకుమారుడు మింగి పెద్ద నాగన్నగౌడు, చిన్న కుమారుడు నందికొట్కూరు సూపర్ బజార్ మాజీ వైస్‌చైర్మెన్ మింగి చిన్న నాగన్నగౌడు, కూతుళ్ళు నారాయణమ్మ, గౌరమ్మ, కళ్యాణమ్మలను గ్రామస్తులు పరమార్శించి ఒదార్చారు. పెద్దక్క మృతికి సంతాపం తెలియజేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంగళవారం పెద్దక్క దహన సంస్కారాలు నిర్వహిస్తున్నట్లు అమె చిన్న కుమారుడు నందికొట్కూరు సూపర్ బజార్ మాజీ వైస్ చైర్మెన్ మింగి చిన్న నాగన్న గౌడు తెలిపారు.

## ప్రజాసమస్యలపై శాంతియుతంగా పోరాటం



జెండావిష్కరణ చేస్తున్న లోక్‌సత్తా పార్టీ నాయకులు

**పత్తికొండ,అక్టోబరు 3,ప్రభాతవార్త :** లోక్‌సత్తా పార్టీ ప్రజాసమస్యలపై శాంతియుతంగా పోరాటం చేస్తుందని లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనందాచారి,ఆదోని డివిజన్ కన్వీనర్ శేఖర్‌లు అన్నారు. సోమవారం లోక్‌సత్తా పార్టీ 16వ ఆవిర్బావ దినోత్సవం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో గుత్తి టర్నింగ్‌లో నియోజకవర్గ భాద్యులు పెడసాని జయరాముడు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనందాచారి,ఆదోని డివిజన్ కన్వీనర్ శేఖర్ ముఖ్యఅతిథులుగా హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2006 అక్టోబరు 2న ప్రజలే ప్రభువులు..పాలకులే సేవకులు.. అనే నినాదంతో లోక్‌సత్తా పార్టీని డాక్టర్ జయప్రకాష్ నారాయణ(ఐఏఎస్) ప్రారంభించారన్నారు. ఇప్పటికీ అలుపెరగని పోరాటంతో ప్రజా సమస్యలపై శాంతియుతంగా లోక్‌సత్తా పార్టీ పోరాటం చేస్తుందన్నారు. మా పార్టీ ప్రజలకు ఉపయోగపడే పది అంశాలను ఏజెండాగా తీసుకుని ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రామదాసు గౌడ్, సీనియర్ నాయకులు ప్రసాదు,శ్రీనివాసులు,షరీఫ్,రంగన్న,నాగరాజు,లక్ష్మణ స్వామి,మంజీత్, ఆచారి,పెద్దసంఖ్యలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

